క్లుప్తంగా

తల్లీబిడ్డ వాహనం డ్రైవర్‌పై ఫిర్యాదు



ఎన్నికల ప్రచారంలో డ్రైవర్ రాజేష్ (వృత్తంలో ఉన్న వ్యక్తి)

టెక్కలి: టెక్కలి జిల్లా ఆస్పత్రిలోని తల్లీబిడ్డ వాహనం డ్రైవర్ రాజేష్ ఇటీవల టీడీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంపై వైఎస్సార్‌సీపీ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ నాయకుడు అచ్చెన్నాయుడు చేరీవీధి ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఆ ప్రచారంలో డ్రైవర్ పాల్గొనడంపై అభ్యంతరం తెలియజేస్తూ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.

మిలీనియం మహనీయుడు కార్ల్‌మార్క్స్

శ్రీకాకుళం: మిలీనియం మహనీయుడు కార్ల్‌మార్క్స్‌అని జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ ప్రతినిధులు పొందూరు అప్పారావు, బొడ్డేపల్లి మోహనరావు, గొంటి మురళీధర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవనంలో జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ ఆధ్వర్యంలో కార్ల్‌మార్క్స్ జయంతి నిర్వహించారు. శ్రామిక జీవుల పక్షాన నిలిచిన గొప్ప యోధుడు కార్ల్‌మార్క్స్ అని కొనియాడారు. ప్రపంచ కార్మికులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి మోహనరావు, సంపతిరావు కిషోర్‌కుమార్, బమ్మిడి శ్రీరామమూర్తి, కుప్పిలి కామేశ్వరరావు, బొడ్డేపల్లి జనార్దనరావు, సామ సంజీవరావు, గొంటి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటాక్ చిత్రలేఖన పోటీ విజేతగా కావ్య

శ్రీకాకుళం కల్చరల్: జాతీయ స్థాయి ఇంటాక్ చిత్రలేఖనం పోటీలలో పి.కావ్య ప్రాంతీయ విజేతగా నిలిచిందని ఇంటాక్ కన్వీనర్ ఎస్.సన్యాసిరావు, అడిషనల్ కన్వీనర్ వి.జగన్నాథం నాయుడు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంటాక్ న్యూఢిల్లీ నిర్వహించిన మై మాన్యుమెంట్స్ సెర్ఫ్ చిత్రలేఖన పోటీల్లో ఇంటాక్ శ్రీకాకుళం చాప్టర్ ప్రాంతీయ అవార్డు గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. మొత్తం 101 ఇంటాక్ చాప్టర్లు పాల్గొనగా న్యూసెంట్రల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి.కావ్య చారిత్రక శ్రీముఖలింగం ఆలయాన్ని చిత్రీకరించి విజేతగా నిలిచింది. విద్యార్థినితో పాటు ఎన్‌సీఎస్ డైరెక్టర్ పి.శ్రీకాంత్‌ను కో కన్వీనర్ నటుకుల మోహన్, ఇంటాక్ సభ్యులు ఆదివారం అభినందించారు.

సజావుగా నీట్

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలేంలోని శ్రీ శివానీ ఇంజినీరింగ్ కాలేజీలో ఆదివారం నిర్వహించిన నీట్ -2024 ఆన్‌లైన్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 720 మందికి గాను 702 మంది హాజరయ్యారు. ప్రత్యేక పరిశీలకులు పర్యవేక్షించారు.

మబగాంలో ఉన్నతి పథకంలో వచ్చిన ఆటోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్(ఫైల్)



ఉన్నతిమైన ఆశయం

- ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధికి ఆటోల మంజూరు
- సున్నా వడ్డీకే రుణాలు..సులభ వాయిదాల్లో చెల్లింపులు

అభివృద్ధి పథం సంక్షేమ రథం

నరసన్నపేట: స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఉన్నతి' పథకం సత్ఫలితాలనిస్తోంది. అర్హులైన మహిళలు ఆటోలు కొనుగోలు చేస్తూ ఉపాధి పొందేందుకు వీలుగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తోంది. ఇప్పటికే జిల్లాలో 13 మందికి రుణాలు మంజూరు చేసి ఆటోలు సైతం పంపిణీ చేసింది.

వడ్డీలేని రుణాలు..

మహిళల ఆర్థికాభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఈ పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారు. ఆటో కొనుగోలుకు అయ్యే ఖర్చులో లబ్ధిదారులు కేవలం 10 శాతం మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 90 శాతం రుణాన్ని సెర్ప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ రుణానికి ఎలాంటి వడ్డీ ఉండదు. మొత్తం రుణం 48 సులభ వాయిదాల్లో చెల్లించే సౌకర్యం కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న మహిళలకు మాత్రమే ఈ పథకానికి అర్హులు.

తొలి విడతగా 13 మందికి..

జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు ఆహ్వానించగా అర్హులుగా 13 మందిని ఎంపిక చేశారు. ఈ మేరకు రుణాలు మంజూరు చేసి ఆటోలు కొనుగోలు చేయించి అప్పటి కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌తో ప్రారంభించారు. పోలాకి, జలుమూరు మండలాల్లో ఆటోలు పొందిన లబ్ధిదారులు ఆటోలను నడుపుతూ ఉపాధి పొందుతున్నారు. ఆమదాలవలస, సారవకోట, ఎచ్చెర్ల, జలుమూరు, పోలాకి, శ్రీకాకుళం, టెక్కలి, పలాస, రణస్థలం, ఎల్‌ఎన్‌పేట, మెళియాపుట్టి మండలాల్లో ఒక్కొక్కరికి చొప్పున ఉన్నతి పథకంలో ఆటోలు అందజేశారు.

కుటుంబానికి అండగా..



నాలాంటి పేద ఎస్సీ మహిళకు వడ్డీ లేని రుణంతో ఆటో ఇచ్చి ఆదుకున్నారు. ఆటో బాగా నడుపుతున్నాను. ఆదాయం కూడా బాగుంది. సకాలంలో రుణం చెల్లించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేరుస్తా.

– ఇప్పిలి దుర్గ, జలుమూరు

కుటుంబానికి దన్నుగా..



ఆటో కొనుగోలుకు రుణం ఇచ్చి ఆదుకున్నారు. చాలా ఆనందంగా ఉంది. నా కుటుంబాన్ని బాగా పోషించుకోగలననే ధైర్యం కలుగుతుంది. అధికారులు, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను.

– కళింగపట్నం రవలి, బద్రి, సారవకోట మండలం

సద్వినియోగం చేసుకున్నా..



'ఉన్నతి' పథకం నాలాంటి మహిళలకు ఎంతగానో ఉపకరించింది. సాధారణంగా ఎస్సీ కుటుంబాలు ఒక ఆటో కొనుగోలు చేయాలంటే ఎంతో కష్టం. అలాంటిది వడ్డీ లేకుండా ప్రభుత్వం సెర్ప్ సహకారంతో రుణం చెల్లించి ఆటోలు కొనుగోలు చేసి ఆదుకుంది.

– కోతి రాజిపోలమ్మ, చీడివలస, పోలాకి మండలం

జీవనాధారం..



జగనన్న ప్రభుత్వం ఆటోను వడ్డీలేని రుణంతో మంజూరు చేసి ఆదుకుంది. కుటుంబ పోషణకు వీలు కలిగింది. నేనూ, సమయం ఉన్నప్పుడు మా ఆయన ఆటో తీస్తున్నాం. ఆదాయం ఆశాజనకంగా ఉంది. జగనన్న మేలు మరిచిపోలేం.

– బానాల అరుద్ర, మోదుగువలస, ఎల్‌ఎన్‌పేట మండలం

గడప గడపకు మేనిఫెస్టోకు విశేష స్పందన



నరసన్నపేట బజారువీధిలో మేనిఫెస్టోను పంపిణీ చేస్తున్న నాయకులు



లింగాలపాడు గ్రామస్తులకు మేనిఫెస్టో ఇస్తున్న సర్పంచ్ రమేష్ తదితరులు

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను కార్యకర్తలు, నాయకులు, మాజీ వలంటీర్లు ఇంటింటికీ తీసుకెళ్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో ఈ ప్రక్రియ ప్రారంభం అయింది. ఆదివారం నరసన్నపేట మండలంలోని 34 పంచాయతీల్లో నాయకులు నిర్వహించారు. కాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ప్రచారంలో పాల్గొన్న పార్టీ నాయకులు యాబాజి రమేష్, వైశ్యరాజు కేశవరాజు, ఆరంగి శ్రీను, సదాశివుని కృష్ణ తదితరులు అన్నారు. మేనిఫెస్టోపై మహిళలు మరింత ఆసక్తిగా, నమ్మకంగా ఉన్నారన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్



నరసన్నపేట: పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి పోలింగ్ కేంద్రం వద్ద వేచి ఉన్న ఉద్యోగులు

- నరసన్నపేటలో ఓటును వినియోగించుకున్న 1451 మంది ఉద్యోగులు



పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య



టెక్కలిలో పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి మన్‌జీర్ జిలానీ సమూన్, ఆర్వో నూరుల్ కమర్

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రెండో రోజైన ఆదివారం ప్రశాంతంగా జరిగింది నాలుగు మండలాల నుంచి వచ్చిన 1451 మంది ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాలకు చెందిన పోలింగ్ సిబ్బందికి వేర్వేరుగా ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలీసు భద్రత పెంచారు. కాలేజీ రోడ్డులో ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ఘర్షణలకు తావు తీశారు. ఇదే ప్రాంగణంలోని డిగ్రీ కళాశాల వద్ద ఈవీఎంల కమిషనింగ్ జరుగుతుంది. దీనికి వెళ్తున్న రెవెన్యూ ఉద్యోగులు, సెక్టోరియల్ ఆఫీసర్లను అడ్డుకోవడంతో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. రెవెన్యూ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. తరువాత నరసన్నపేట ఎస్‌ఐ అశోక్‌బాబు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం బయట రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ప్రచారం నిమిత్తం టెంట్లు వేసి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు చేరారు. దీంతో ముందు జాగ్రత్తగా వారిని టెంట్లు నుంచి ఖాళీ చేయించి పోలీసులు దూరంగా పంపించేశారు. దీనిని రెండు పార్టీల కార్యకర్తలు, నాయకులు వ్యతిరేకించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నామని.. సహకరించాలని ఎస్‌ఐ కోరడంతో పరిస్థితి చక్క బడింది.



టెక్కలి: ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూ కట్టిన ఉద్యోగులు

టెక్కలిలో ఓటు వేసిన 1528 మంది

టెక్కలి: టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ రెండో రోజు ప్రశాంతంగా జరిగింది. మొదటి రోజు కంటే ఆదివారం అధిక సంఖ్యలో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి మన్‌జీర్ జిలానీ సమూన్, నియోజకవర్గం ఆర్వో నూరుల్ కమర్ తదితరులు పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మన్‌జీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. కాగా ఆదివారం 1528 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. టెక్కలి మండలం నుంచి 301 మంది, సంతబొమ్మాళి-307, నందిగాం-277, కోటబొమ్మాళి -1లో 338, కోటబొమ్మాళి-2లో 305 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియపై కార్యకర్తలతో సమీక్షించారు.

సంతృప్తిగా నువ్వు దిగుబడి



ఎండబెట్టేందుకు సిద్ధం చేసిన నువ్వు చేను

సారవకోట: మండలంలో ఈ ఏడాది నువ్వు పంట దిగుబడి సంతృప్తిగా ఉందని రైతులు చెబుతున్నారు. రంగసాగరంలో నీరు సమృద్ధిగా ఉన్న రోజుల్లో మండల కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల వారు రబీలో వరి సాగు చేసేవారు. అయితే ఈ ఏడాది నీరు అనుకున్న స్థాయిలో లేకపోవడంతో వరికి బదులు నువ్వు పంటను అధిక విస్తీర్ణం వేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా రావడంతో దిగుబడి బాగుందని రైతులు చెబుతున్నారు. కొంతమంది నువ్వు పంటను కోసేసి కల్లాలకు తరలించి ఆరబెడుతున్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజలకు మేలు

- ఎన్నికల ప్రచారంలో టెక్కలి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్
- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి



నందిగాం: దిమిలాడలో ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

ప్రచార పర్వం

నందిగాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజలకు అన్నివిధాలుగా మేలు జరిగిందని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. పేదలకు మేలు చేస్తున్న జగన్‌కు, పెత్తందారుల పక్షాన ఉన్న చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల పోరులో ప్రజా ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని నర్సిపురం, దేవళభద్ర, లఖిదాసుపురం, దిమిలాడ, లింగాలపాడు, శివరాంపురం, రౌతుపురం, సైలాడ, బంజీరుపేట, కోటియాకొండపేట, కోటిపల్లి, బడబంద, నరేంద్రపురం, వేణుగోపాలపురం, కొండపేట, వల్లభరాయుడుపాడు, బరిణిగాం,దేవాడ, దొడ్డ రామచంద్రాపురం,ముజ్జవాడ, చరణదాసుపురం, పాలురు, మణిగాం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ అందించిన సంక్షేమ పథకాలతో ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన పొందారని గుర్తు చేశారు. విద్య, వైద్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఇంటి వద్దకే వైద్యం, ఫ్యామిలీ డాక్టర్ విధానం, ఆరోగ్య సురక్ష గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని చెప్పారు. తన మేనిఫెస్టోలో సాధ్యమైన, రాష్ట్ర బడ్జెట్‌కు అనుకూలంగా ఉన్న హామీలను మాత్రమే ఇచ్చిన జగన్‌ను ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయని దువ్వాడ అన్నారు. ఆ పార్టీలకు ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. టెక్కలి ఎమ్మెల్యేగా ఉన్న అచ్చెన్నాయుడు భావనపాడు పోర్టు పేరుతో వేల ఎకరాలు దోచేయాలని చూశారని దువ్వాడ అన్నారు. కానీ మూలపేట పోర్టుకు అవసరమైన మేరకు మాత్రమే ప్రభుత్వం భూములు తీసుకొని వాళ్లకి మెరుగైన ప్యాకేజీ అందించిందని గుర్తు చేశారు. మూలపేట పోర్టుతో జిల్లా ముఖచిత్రమే మారనుందన్నారు. అయితే అచ్చెన్నాయుడు మాత్రం సిగ్గు లేకుండా ఒక్కడి కోసమే పోర్టు అని ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. కరోనా సమయంలో కనిపించని ఆయన ఇప్పుడు ఎన్నికల వేళ వచ్చి ఓట్లు అడుగుతున్న విషయాన్ని నియోజకవర్గ ప్రజలకు గమనిస్తున్నారన్నారు. మాయమాటలతో కాలం గడిపే రోజులు అచ్చెన్నాయుడుకు పోయావన్నారు. రెండు పర్యాయాలు ఎంపీగా ఉన్న రామ్మోహన్‌నాయుడు నియోజకవర్గానికి చేసిన ఒక్క మంచిపని కూడా లేదన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, నాయకులు యర్ర చక్రవర్తి, కింతల ధర్మారావు, మాదిన గోపాలక్రిష్ణ, బాలక మధు, బార్నన బాలక్రిష్ణ, మడపాల సంజీవరావు, నడుపూరు పాపారావు, పొందల లక్ష్మణరావు, చిన్ని జోగారావు, పిన్నింటి జయరాం, శంబాన దాలయ్య, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, చిన్ని జోగారావు, రేగల కూర్మారావు, మళ్ల సీతారాం, బొంగి హనుమంతురావు, మాదిన శ్రీదేవమ్మ, సర్లాన బైరాగి, బలరాం, లావన్న ఉన్నారు.



నరసన్నపేట: కృష్ణదాస్‌కు తిలకం దిద్దుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు వరుదు నాగేశ్వరి



టెక్కలి: బాలాజీనగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

గ్రామాల్లో జోరుగా ప్రచారం

టెక్కలి: టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ తరఫున నాయకులు గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. టెక్కలి మేజర్ పంచాయతీ పరిధి బాలాజీనగర్, వెంకటేశ్వర కాలనీ, ఆర్టీసీ డిపో తదితర ప్రాంతాల్లో వైస్ ఎంపీపీ పి.రమేష్, నాయకులు చింతాడ గణపతి, డి.పోలయ్య, వై.అనంతయ్య, బి.తులసీరావు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ప్రచారం చేశారు. పోలవరం గ్రామంలో జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, ఎంపీటీసీ సభ్యుడు డి.కూర్మారావు, నాయకులు బి.డిల్లేశ్వరరావు, నందయ్య ఇంటింటా ప్రచారం చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తలగాం పంచాయతీలో వైస్ ఎంపీపీ పి.రమేష్, నాయకులు హెచ్.వెంకటేశ్వరరావు, పి.శ్యామలరావు ప్రచారం చేయగా.. తొలుసూరుపల్లి పంచాయతీలో బి.రామకృష్ణ, అప్పన్న, ధర్మ, శ్రీను తదితరులు ప్రచారాన్ని చేశారు.



టెక్కలి: పోలవరంలో నాయకుల ప్రచారం

ఆశీర్వదించి.... గెలిపించండి



సంతబొమ్మాళి: ప్రచారం చేస్తున్న వసంతరెడ్డి

సంతబొమ్మాళి: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి కోరారు. హనుమంతునాయుడుపేట పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. చంద్రబాబు అబద్ధపు హామీలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. స్థానిక సర్పంచ్ పాల మహాలక్ష్మి, పార్టీ నాయకులు పాల మహేష్‌రెడ్డి, ధనుంజరెడ్డి, గిన్ని ప్రకాష్ ఉన్నారు.

బూటకపు మేనిఫెస్టోని నమ్మవద్దు: కృష్ణదాస్

సారవకోట: చంద్రబాబు తీసుకొచ్చిన బూటకపు మేనిఫెస్టోను నమ్మవద్దని నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వడ్డినవలస, కొమ్మువలస, మాకివలస, అలుదు, కుమ్మరిగుంట గ్రామాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి పార్టీలు ఇటీవల విడుదల చేసిన బూటకపు మేనిఫెస్టోను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. 2014 ఎన్నికల సమయంలో ఇలాగే నమ్మి మోసపోయారన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికలలో సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలన్నారు. పేదలు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ప్రజలంతా జాగ్రత్తగా ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను చేరువ చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అండగా నిలవాలని కోరారు. టీడీపీ నాయకులు చెబుతున్న మోసపూరిత హామీలను నమ్మొద్దని పిలుపునిచ్చారు. ప్రచారంలో పోలాకి, సారవకోట మండలాల జెడ్పీటీసీ సభ్యులు ధర్మాన కృష్ణచైతన్య, వరుదు నాగేశ్వరి, ధర్మాన రామలింగం నాయుడు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వరుదు దేవీ ప్రసాద్, చిన్నాల లక్ష్మీనారాయణ నాయుడు, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీలు గుజ్జుపురం రామారావు, పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, సర్పంచ్‌లు సాగిపల్లి దండాశి, బాడాన కృష్ణారావు, ఇసై షణ్ముఖరావు, ఎంపీటీసీ సభ్యురాలు పంచిరెడ్డి జ్ఞానేశ్వరి, నాయకులు రావాడ శ్రీనివాసరావు, పారిశెల్లి తేజేశ్వరరావు, నిక్కు కృష్ణారావు, కోరాడ అప్పయ్య, బూర్లె మోహనరావు, బొంగు కొండయ్య, తంగి రమణ, రావాడ బాస్కరరావు, గేదెల శరత్ ఉన్నారు.

చంద్రబాబును నమ్మవద్దు

కోటబొమ్మాళి: చంద్రబాబు బూటకపు హామీలను నమ్మవద్దని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, కాల్ల సంజీవరావులు కోటబొమ్మాళి, సరియాపల్లి, రామేశ్వరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. నాయకులు పేడాడ వెంకటరావు, పిట్ట శ్రీనివాస్, పంకురామం, పొట్నూరు బుజ్జి, డబ్బీరు ప్రదీప్, ఎస్.వినోద్ పాల్గొన్నారు.



నరసన్నపేట: వడ్డినవలసలో ప్రచారం చేస్తున్న ధర్మాన కృష్ణ చైతన్య



కోటబొమ్మాళిలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

మబగాంలో ఉన్నతి పథకంలో వచ్చిన ఆటోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్(ఫైల్)



ఉన్నతిమైన ఆశయం

- ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధికి ఆటోల మంజూరు
- సున్నా వడ్డీకే రుణాలు..సులభ వాయిదాల్లో చెల్లింపులు



సంక్షేమ రథం

నరసన్నపేట: స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఉన్నతి' పథకం సత్ఫలితాలనిస్తోంది. అర్హులైన మహిళలు ఆటోలు కొనుగోలు చేస్తూ ఉపాధి పొందేందుకు వీలుగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తోంది. ఇప్పటికే జిల్లాలో 13 మందికి రుణాలు మంజూరు చేసి ఆటోలు సైతం పంపిణీ చేసింది.

వడ్డీలేని రుణాలు..

మహిళల ఆర్థికాభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారు. ఆటో కొనుగోలుకు అయ్యే ఖర్చులో లబ్ధిదారులు కేవలం 10 శాతం మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 90 శాతం రుణాన్ని సెర్ప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ రుణానికి ఎలాంటి వడ్డీ ఉండదు. మొత్తం రుణం 48 సులభ వాయిదాల్లో చెల్లించే సౌకర్యం కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న మహిళలకు మాత్రమే ఈ పథకానికి అర్హులు.

తొలి విడతగా 13 మందికి..

జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు ఆహ్వానించగా అర్హులుగా 13 మందిని ఎంపిక చేశారు. ఈ మేరకు రుణాలు మంజూరు చేసి ఆటోలు కొనుగోలు చేయించి అప్పటి కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌తో ప్రారంభించారు. పోలాకి, జలుమూరు మండలాల్లో ఆటోలు పొందిన లబ్ధిదారులు ఆటోలను నడుపుతూ ఉపాధి పొందుతున్నారు. ఆమదాలవలస, సారవకోట, ఎచ్చెర్ల, జలుమూరు, పోలాకి, శ్రీకాకుళం, టెక్కలి, పలాస, రణస్థలం, ఎల్‌ఎన్‌పేట, మెళియాపుట్టి మండలాల్లో ఒక్కొక్కరికి చొప్పున ఉన్నతి పథకంలో ఆటోలు అందజేశారు.

కుటుంబానికి అండగా..



నాలాంటి పేద ఎస్సీ మహిళకు వడ్డీ లేని రుణంతో ఆటో ఇచ్చి ఆదుకున్నారు. ఆటో బాగా నడుపుతున్నాను. ఆదాయం కూడా బాగుంది. సకాలంలో రుణం చెల్లించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చుతా.

– ఇప్పిలి దుర్గ, జలుమూరు

కుటుంబానికి దన్నుగా..



ఆటో కొనుగోలుకు రుణం ఇచ్చి ఆదుకున్నారు. చాలా ఆనందంగా ఉంది. నా కుటుంబాన్ని బాగా పోషించుకోగలననే ధైర్యం కలుగుతుంది. అధికారులు, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను.

– కళింగపట్నం రవళి, బద్రి, సారవకోట మండలం

సద్వినియోగం చేసుకున్నా..



'ఉన్నతి' పథకం నాలాంటి మహిళలకు ఎంతగానో ఉపకరించింది. సాధారణంగా ఎస్సీ కుటుంబాలు ఒక ఆటో కొనుగోలు చేయాలంటే ఎంతో కష్టం. అలాంటిది వడ్డీ లేకుండా ప్రభుత్వం సెర్ప్ సహకారంతో రుణం చెల్లించి ఆటోలు కొనుగోలు చేసి ఆదుకుంది.

– కోతి రాణిపోలమ్మ, చీడివలస, పోలాకి మండలం

జీవనాధారం..



జగనన్న ప్రభుత్వం ఆటోను వడ్డీలేని రుణంతో మంజూరు చేసి ఆదుకుంది. కుటుంబ పోషణకు వీలు కలిగింది. నేనూ, సమయం ఉన్నప్పుడు మా ఆయన ఆటో తీస్తున్నాం. ఆదాయం ఆశాజనకంగా ఉంది. జగనన్న మేలు మరిచిపోలేం.

– బానాల అరుద్ర, మోదుగువలస, ఎల్‌ఎన్‌పేట మండలం

భక్తిశ్రద్ధలతో రాజయోగ సిద్ధి హోమం



హోమంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 8వ వార్డు నర్సిపురం గ్రామంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ సిర్ల రవిచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరాజయోగ సిద్ధి హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన హోమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు మానవత్వానికి మధ్యగల సంబంధాన్ని వివరించారు. దేవుని ఆశీస్సులతో ప్రజలంతా తన గెలుపునకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బోర కృష్ణారావు, తమలంపూడి శ్రీనివాసరెడ్డి, బడగల బల్లయ్య, కౌన్సిలర్ పిచ్చుకల అజయ్, డబ్బీరు భవానీశంకర్, కొర్ల శిరీషా, శంకర్ పండా, రోణంకి శాంతికుమారి, ఎంఎస్ మూర్తి, గౌరీ త్యాడి, బుద్దిరెడ్డి శ్రీను, రామచంద్రరాజు, ఆసపన్న మాధవరావు, వినోద్, దువ్వారపు చినబాబు, పోలాకి దేవేంద్ర పాత్రో తదితరులు పాల్గొన్నారు.

పలాసలో ఎన్నికల ప్రచారం నేడు

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస మండలంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన క్యాంప్ కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం కంబిరిగాం, కేదారిపురం, తామరాపల్లి, గంగువాడ, చినంచలలో ప్రచారం ఉంటుందన్నారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం వీరరామచంద్రపురం, గోదావరి, పెదంచల, రాజగోపాలపురం, మరదరాజపురం, జగన్నాథపురంలో ప్రచారం నిర్వహించనున్నారని తెలిపారు.

అరుణోదయ రామారావుకు నివాళి



రామారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పలాస: విప్లవ సాంస్కృతికోద్యమ రథ సారధి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక నేత అరుణోదయ రామారావుకు రచయితలు, కళాకారులు ఘన నివాళులర్పించారు. ఆయన 5వ వర్ధంతి సభను పలాస మండలం మాకన్నపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాకారులకు ఆయన జీవితం ఆదర్శనీయమని కొనియాడారు. ఉద్దానం గ్రామాలతో ఆయనకున్న ఉద్యమ సంబంధాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో రచయితలు కుత్తుం వినోద్, నిశితాసి, కళాకారులు కుత్తుం ధర్మారావు, బత్తిన మోహనరావు, సైని సింహాద్రి, పి.పార్వతి, ఎస్.కళావతి, ఎం.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో జోరుగా ఎన్నికల ప్రచారాలు సాగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ నాయకులంతా ప్రతి ఇంటికీ వెళ్లి గత ఐదేళ్లలో జరిగిన మేలును తెలియజేస్తున్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు వివరిస్తూ, మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సోంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సోంపేట: కొర్లాంలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: మందస మండలంలోని చినబహాడపల్లిలో....



కాశీబుగ్గ: పలాస మండలం చినంచల గ్రామంలో...



కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 5వ వార్డులో...



ఇచ్ఛాపురం రూరల్: టి.బరంపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడులో ప్రచారం చేస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: మండపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సర్పంచ్ శశిరేఖ

క్లుప్తంగా

బ్రాహ్మణతర్లాలో ఇంటింటా ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

పలాస: మండలంలోని బ్రాహ్మణతర్లా గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. రాష్ట్ర మంత్రి, పలాస ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజును, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయడంతో పాటు బొట్టుపెట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దంతం వైకుంఠరావు, కర్ర గంగాధరరావు, బాడాన పుష్ప, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు'



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కంచిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు అన్నారు. మండలంలోని ముండ్ల పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో ప్రభుత్వ పాలనను, వైఎస్సార్‌సీపీ నూతన మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్ర ప్రధాన్, కుంబరినౌగాం సర్పంచ్ హరిబంధు జన్ని, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, రంగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో శ్రీదేవి ప్రచారం



శ్రీదేవికి బొట్టుపెడుతున్న గిరిజన మహిళ

కాశీబుగ్గ: మందస మండలంలోని కొండలోగాం పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గిరిజన గ్రామాల్లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొయ్యడూరు, గోపుటూరు, రామరాయి, గడ్డూరు, చాపరాయి, పట్టులోగాం, జెన్నివీధి, ఇంద్రాడివీధి, చింతచెట్టువీధి, కరియపల్లి, బోయినవీధి, బొడ్డుచెట్టువీధి, టబ్బాగాం గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, పార్టీ మహిళా అధ్యక్షురాలు బోర చంద్రకళ, మాజీ ఎంపీటీసీ బృందావన్ తదితరులు పాల్గొన్నారు.

'పార్టీ విజయానికి కృషి చేయాలి'



మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

సోంపేట: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ పిలుపునిచ్చారు. పట్టణంలోని మేస్త్రీ యూనియన్, ఆటో యూనియన్ తదితర సంఘాల ప్రతినిధులతో ఆదివారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో అన్నివర్గాలకు మేలు జరిగిందన్నారు. ప్రతీ కుటుంబం, ప్రతీ వర్గం అభివృద్ధికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, ఎంపీటీసీ పాడుగు కామేష్ తదితరులు పాల్గొన్నారు.

మన ఓటు మన భవిత



అవగాహన కల్పిస్తున్న మానవహక్కుల వేదిక ప్రతినిధులు

సోంపేట: పట్టణంలో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో మన ఓటు మన భవిత కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ గురించి తెలియజేశారు. రాజకీయ నాయకులు ఇచ్చేదానికి ఆశపడకుండా మన అవసరాలు తెలియజేసి, వాటిని తీర్చడానికి ముందుకు వచ్చేవారికి ఓటు వేయాలన్నారు. ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మానవహక్కుల వేదిక ఉపాధ్యక్షుడు కేవీ జగన్నాథరావు, బీన ఢిల్లీరావు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

శిరీషకు ఓటేస్తే అల్లుడు ట్యాక్స్ తప్పదు



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మంత్రి సీదిరి అప్పలరాజు
- మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం



అప్పలరాజుకు పూలవర్షంతో స్వాగతం పలుకుతున్న స్థానికులు



మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషకు ఓటువేస్తే యార్లగడ్డ శిరీషాగా మారుతుందని, అప్పుడు అల్లుడు టాక్స్ విధిస్తుందని పలాస నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఆదివారం ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఉదయం వేళలో 29, 26 వార్డుల్లో, సాయంత్రం 28, 30 వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిరీషాకు ఓటువేస్తే అల్లుడు రూపంలో వ్యాపారులకు గండం ఏర్పడుతుందన్నారు. జీడి పప్పు వ్యాపారులు ప్యాకెట్‌కు ట్యాక్స్ కట్టాల్సి వస్తుందని, జంట పట్టణాల్లో ఏ వ్యాపారం చేయాలన్నా వారి కనుసన్నల్లోనే జరగాలనే రూల్ తెస్తారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వ్యాపారులకు ఎంతో మేలు జరిగిందని తెలియజేశారు. జీడిపప్పు ఎగుమతులకు టాక్స్ తగ్గింపు, పారిశ్రామికవాడ శంకుస్థాపన, వ్యాపారులకు రావాల్సిన బెనిఫిట్స్ అందజేత, వ్యాపారులకు సౌకర్యార్థం జంట పట్టణాలను కలిపే కేటీ రోడ్డు విస్తీర్ణం వంటివి జరిగాయన్నారు. అనునిత్యం ప్రజలకు మేలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావుదొర, ముఖ్య నాయకుడు మల్లా భాస్కరరావు, మల్లా కామేశ్వరరావు, తూముల శ్రీనివాసరావు, తంగుడు కనకరాజు, డబ్బీరు భవానీశంకర్, రాపాక చిన్నారావు, గౌరీ త్యాడి, బడగల బల్లయ్య, బోనెల రాము, ఐతి ఈశ్వరరావు, కొవ్వూరు వినోద్, కాళ్ల తిరుమల తదితరులు పాల్గొన్నారు.

డి.గొనపపుట్టుగలో పల్లెనిద్ర



పల్లె నిద్ర నిర్వహిస్తున్న విజయ



స్థానికులతో మాట్లాడుతున్న పిరియా విజయ

కవిటి: రోజంతా ప్రచార కార్యక్రమాలతో బిజీబిజీగా గడిపిన ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ మండలంలోని డి.గొనపపుట్టుగలో ఆదివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. గ్రామానికి వచ్చిన ఆమెకు ప్రజలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానికంగా వీధుల్లో పర్యటించి ప్రభుత్వ పథకాలపై స్థానికుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆ తర్వాత స్థానిక మండపంలో పడుకోవడానికి ముందు పలువురు మహిళలతో ముచ్చటించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, బెందాళం జయప్రకాష్, సర్పంచ్ బెందాళం కిరణకుమారి, ఎంపీటీసీ చందాన పూర్ణచంద్రుడు, జల్లు నరేష్ పాల్గొన్నారు.

'మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి'



శాసనాంలో ప్రచారం నిర్వహిస్తున్న లల్లూ, నరేంద్ర తదితరులు

ఇచ్ఛాపురం రూరల్: ఈనెల 13వ తేదీన జరగనున్న పోలింగ్‌లో మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ) అన్నారు. మండలంలోని టి.బరంపురం, పి.శాసనాం, కె.శాసనాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ నడిపిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ నర్తు నరేంద్ర యాదవ్, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఏఎంసీ చైర్మన్ ఎన్.బాబూరావు, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, నీలాపు సారధిరెడ్డి, ఎంపీటీసీ మరడ కుమారీ, మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, కొల్లి ఈశ్వరరావు, బోరుభద్ర మోహన్‌దాస్, ఆశి పురుషోత్తమరెడ్డి, బదకల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి సీఎం జగన్



ప్రజలకు అభివాదం చేస్తున్న పిరియా విజయ

- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం అభ్యర్థి పిరియా విజయ
- పలు గ్రామాల్లో జోరుగా ప్రచారం



ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తున్న నాయకులు

కవిటి: రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని తీసుకొచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆశాజ్యోతి అని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి పేరాడ తిలక్‌లు అన్నారు. మండలంలోని బల్లిపుట్టుగ, లండారిపుట్టుగ, చండిపుట్టుగ, డీజీపుట్టుగ, భైరిపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. దీనిలో భాగంగా గత ఐదేళ్లలో జరిగిన మేలును తెలియజేశారు. అలాగే నవరత్నాలు ప్లస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్‌కుమార్ అగర్వాలా, మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక నేతలు బెందాళం జయప్రకాష్, రజనీకుమార్‌దొళాయి, కిరణ్‌కుమారి, చందాన పూర్ణచంద్రుడు, వజ్జ ప్రసాదరావు, మార్పు వెంకటేష్, వై.నీలయ్య, సనపల శ్రీనివాస్, పి.జగదీష్, పి.ఆనందరావు, పి.వైకుంఠరావు, వై.సత్యం, ఎన్ని అశోక్, బి.నరసింహమూర్తి, సనపల జానకిరావు, సనపల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.